

మంగళవారం | 11 | మార్చి | 2025 | పేజీలు: 4


## సమయానికి రారు..
# సరైన వైద్యం అందించరు
### మూగజీవాలకు అందని వైద్యం
### వైద్య అధికారికి వివరణ అడుగగా ఏదైనా రాసుకోండి
### ఎప్పుడైన వస్తా, ఎప్పుడైన వెళ్తుత

2



# ప్రజావాణికి అధికారులు డుమ్మా
### తాసిల్దార్‌తో పాటు ఎంపీడీవో హాజరు
### మిగతా అధికారుల నిర్లక్ష్యం

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 10 ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుంది. ప్రజావాణి అమల్లో తడబడుతుంది. ఆదరణలో కొట్టుమిట్టాడుతుంది. తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం మొక్కుబడిగా తూతు మంత్రంగా

..మిగతా 2లో

## అనధికార లే అవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు
# ప్రభుత్వం అవకాశం
### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీ శాఖల అధికారులు, లే అవుట్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2020 ఆగస్టు 31 నాటికి ముందే అనధికార లే అవుట్లలో 10 శాతం అమ్మకం జరిగి ఉన్నట్లయితే, మిగతా 90 శాతం ప్రస్తుతం క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. దీని కోసం ప్రభుత్వం 25 శాతం రిబేటు అవకాశం మార్చి 31, 2025 నాటి వరకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగత ప్లాట్ల కు కూడా రాయితీ వర్తిస్తుందని తెలిపారు. అభ్యంతరం లేని ప్లాట్ల కు ఈ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డు, ఎండోమెంట్ భూములు, నీటి పారుదల శాఖ భూములు, సీలింగ్ భూములు, శిఖం భూములు, కోర్టు కేసులు ఉన్నటువంటి వాటికి ఈ అవకాశం వర్తించదని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రిజిస్ట్రార్ రమేష్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్ లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.






## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని
# తనిఖీ చేసిన నోడల్ అధికారి

**నాగిరెడ్డిపేట్,మార్చి10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం సోమవారం సందర్శించి పరిశీలించారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు పరీక్షల నిర్వహణ తీరును,విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారుఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పరీక్షలు నిర్వహించాలని పరీక్ష ప్రదేశంలో ఎలాంటి అవచనియా సంఘటనలు జరగకుండా పరిక్షలు నిర్వహించాలని పరీక్షా కేంద్రాల్లో కాపీలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సోమవారం నిర్వహించిన పరీక్షలో జనరల్ విభాగంలో జిల్లాలో 6792 మంది విద్యార్థులకు గాను 6663మంది విద్యార్థులు హాజరయ్యారని ,మిగతా 109 మంది పరీక్షకు గైర్వాజరైనట్లు జిల్లా నోడల్ అధికారి తెలిపారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి నిర్వహించిన అబ్బగోని అశోక్ గౌడ్

2




# ఘనంగా సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి నిర్వహించిన అబ్బగోని అశోక్ గౌడ్

**ఆర్మూర్ :** మొట్ట మొదటి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పులే గారి వర్ధంతి సందర్భంగా నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ కేంద్రంలో తన కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. స్త్రీల విద్యాభివృద్ధి కోసం, హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళ , ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. సావిత్రిబాయి ఆశయ సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తామని, బీసీల పక్షాన ఏ సమస్య వచ్చిన పరిష్కరించి వారి వెన్నంటే ఉంటామని అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. సావిత్రిబాయి మహిళల కోసం అనేక పేద విద్యార్థుల కోసం చదువు కోవాలని వారికి అనేక ఆశ్రమాలను నిర్మించి వారి సాధన కోసం పనిచేయడం జరిగిందని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. సావిత్రిబాయి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తామని అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా నాయకులు కొయ్యడ నరసింహులు గౌడ్, సూరి నీడ దశరథ్, ఊర్మిళ శ్రీరాం గౌడ్, జీవన్ గౌడ్ తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు డుమ్మా

మొదటి పేజీ తరువాయి...

మారుతుంది.కామరెడ్డి జిల్లా పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దశరథ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఒక మండల పరిషత్ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి తప్ప మిగతా శాఖలు వ్యవసాయ శాఖ, ఆరోగ్య శాఖ, నీటిపారుదల శాఖ, విద్యాశాఖ రోడ్లు భవన శాఖ పంచాయతీరాజ్, శిశు సంక్షేమ ,పశువైద్య, విద్యుత్ శాఖ, ఐకెపి,ఐసిడిఎస్,తదితర శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ప్రజా సమస్యలే పరిష్కరించాల్సిన అధికారులే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు రాకపోవడంతో జిల్లా కేంద్రానికి వెళ్లి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు అందజేస్తున్నట్లు అర్జీదారులు ఆరోపిస్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అధికారులు ఒక్కరిద్దరు తప్ప ఎవరు రావడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దుమ్మ కొడుతున్న అధికారులపై చర్యలు లేకపోవడం వల్లనే అధికారులు ప్రజావాణిపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజావాణికి ఎవరైతే అధికారులు రావడం లేదు వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అని తాసిల్దార్ దశరత్ కు వివరణ అడగాలా కలెక్టర్ ఎంతమంది హాజరయ్యారని అడిగితే హాజరు కాని అధికారుల పేర్లను పై అధికారులకు పంపిస్తామని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రజావాణిలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ప్రజల సమస్యలను తీర్చాలని కోరుకుంటున్నారు.

# సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని

## జిల్లా కలెక్టర్




కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.మహిళలు పురుషులతో పోటీ పడాలని సూచించారు. విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ మహిళలకు తగిన గౌరవం ఇవ్వాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తుందని గుర్తు చేశారు. రాజకీయంలో పురుషులతో సమానంగా పోటీలో ఉండాలని కోరారు. టిఎన్జిఎస్ జిల్లా నరాల వెంకటరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జరుపు కునేందుకు అవకాశం ఇచ్చినందుకు జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ సేవలందించిన మహిళలకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, జిల్లా సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, మహిళ ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు సాయిలు, శ్రావణ్, లక్ష్మణ్, రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ రాజ్ కుమార్ , సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఖదీర్, రాజమణి, శ్రీకాంత్, దత్తు సాయినాథ్, వివిధ తాలూకాలో అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సృజన్, ఎల్లారెడ్డి అధ్యక్షులు మహిపాల్ కార్యదర్శి చరణ్ దోమకొండ అధ్యక్షులు సంతోష్ కార్యదర్శి రమేష్ బాన్సువాడ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు వివిధ తాలూకాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సమయానికి రారు.. సరైన వైద్యం అందించరు





**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 10** పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని వైద్య శాలలో మూగ జీవాలకు సరైన వైద్యం అందించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో విమర్శలు వినిపిస్తున్నాయి. సమయానికి పశువైద్యశాల తెరుచుకోక పోవడంతో పశువులను తీసుకుని వచ్చి వారు వేచి చూసి వెనుదిరుగుతున్నారు. భవనానికి తాళం వేసి దర్శనమిస్తుండటంతో వైద్యులు, సిబ్బంది. ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి నెలకొంది. లక్షలు వెచ్చించి భవనం నిర్మించగా, పశు వైద్యాధికారి, సిబ్బంది ఉండాల్సి ఉండగా, ఏ ఒక్కరూ సమయ పాలన పాటించకపోవడంతో మూగ జీవాల రోదన అంతా ఇంతా కాదు. సంబంధిత పశు వైద్యాధికారి మధ్యాహ్నం హాస్పిటల్ వచ్చారు. అక్కడికి వెళ్లి వివరణ అడుగగా అక్కడ ఉన్నాం, ఇక్కడ ఉన్నాం అంటూ సమాధానం ఇస్తున్నారే తప్ప బిచ్కుంద ఇంచార్జి ఉంది అని సమాధానమిచ్చారు.అయితే ఇక్కడి సిబ్బంది అయినా సమయపాలన పాటించాలి.సరైన స్పందన లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు ఏదైనా చికిత్స అవసరముండి తీసుకుని వచ్చినా ఫలితం లేకుండా పోతుందని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పశువైద్యశాలలో మూగ జీవాలకు వైద్యం అందేటట్లు చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమనియామకాలు రద్దు చేయాలి

## పి డి ఎస్ యు డిమాండ్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** తెలంగాణ యూనివర్సిటీలో సౌత్ క్యాంపస్ మరియు మెయిన్ క్యాంపస్లలో వివిధ సబ్జెక్టు విభాగాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు అక్రమ పద్ధతులు జరిగినాయి వెంటనే ఆ నియమకాన్ని రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి నియమ నిబంధనలు పరంగా నియామకం చేపట్టాల్సిందిగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి. సురేష్ మాట్లాడుతూ,ఫిబ్రవరి 24 తేదీ నాడు తెలుగు,ఇంగ్లీష్, ఫార్మా సిటికల్, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్లో గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు నోటిఫికేషన్ యూనివర్సిటీ రిజిస్టర్ ద్వారా విడుదల చేశారన్నారు. కానీ ఇట్టి నోటిఫికేషన్ వారి డిపార్ట్మెంట్ నోటీసు బోర్డు మీద తప్ప పత్రిక ప్రకటన ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం దుర్మార్గమన్నారు. పాఠశాల స్థాయిలో కూడా ఎటువంటి చిన్న నియామకం జరిగిన పత్రిక ప్రకటన ఇవ్వడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ రిక్రూమెంట్ జరుగుతున్న విషయం ఎవరికీ తెలియకుండా తమకు కావలసిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా దొంగ చాటున నియామకం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఇట్టి నియమకం రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు అందే విధంగా భర్తీ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు తెలంగాణ యూనివర్సిటీ వీసీ,రిజిస్టర్లు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులు శ్రీరామ్, వేణు ,రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య మండల నూతన కార్యవర్గం ఎన్నిక





**నాగిరెడ్డిపేట్,మార్చి 10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో నాగిరెడ్డిపేట్ మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించి మండల మహిళా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నట్లు ఏపీఎం జగదీష్ కుమార్ తెలిపారు. మండలంలో ఉన్న 32 గ్రామ సంఘాల నుంచి రెండు నుంచి మూడు సంఘాలను కలిపి ఒక నియోజకవర్గంగా ఏర్పాటు చేసి 9 నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల అధికారిగా ఏపీఎం ప్రసన్న రాణి సమక్షంలో ఈ ఎన్నికను నిర్వహించి 1995 మాక్స్ చట్టం ప్రకారం మహిళా సమాఖ్య విధులను గురించి సంఘ సభ్యులకు వివరించారు.ముగ్గురు పాలకవర్గ సభ్యులకు ఎన్నిక నిర్వహించారు.మండల సమాఖ్య అధ్యక్షురాలిగా గోపాల్ పెట్ గ్రామానికి చెందిన బెస్త శాంత,ప్రధాన కార్యదర్శిగా గోలి లింగాల గ్రామానికి చెందిన నాయికోటి మంజులను,కోశాధికారిగా మాల్తుమ్మెద గ్రామానికి చెందిన బోయిని మమతను ఎన్నుకున్నట్లు ఏపీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బిబిపేట మండల కేంద్రంలో శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# చలివేంద్ర ప్రారంభం





**కామారెడ్డి ప్రజాజ్యోతి (బిబిపేట్) ప్రతినిధి మార్చి 10.** బిబిపేట మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ప్రజల సౌకర్యార్థం శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ బిబిపేట మండల్ అధ్యక్షుడు సుతరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చుట్టుపక్కల విధివిద గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం ప్రజలు రాకపోకలు సాగిస్తారని వేసవిలో వారికి దాహార్తి నీ తీర్చేందుకు శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, తాసిల్దార్ సత్యనారాయణ, ఎస్సై ప్రభాకర్, బీబీపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, నాయకులు భూమగౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి

**నాగిరెడ్డిపేట్,మార్చి10(ప్రజాజ్యోతి):** సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి,అనగారిని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు మండలంలోని తాండూర్ గ్రామం లో ఘనంగా నిర్వహించారు. సోమవారం అంబెడ్కర్ చౌరస్తాలో అంబెడ్కర్ విగ్రహం దగ్గర ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె నిమ్నజాతి అభ్యున్నతికి చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆమె గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల దేవ్ కుమార్, సీనియర్ నాయకులు మునిగేపల్లి సంగయ్య , బోరంచ అమృతరావు, బోరంచ కమలాకర్, శేరి సంజీవులు,శేరీ,సుందర్, శేరి రాజు, అచ్చన్న పల్లి లింగం, లింగాల కిరణ్, అక్కమొల సురేందర్, అక్క మొల ఆగమయ్య, శితాల భాస్కర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంగలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల శక్తి సామర్థ్యాల పరిశీలన

**నాగిరెడ్డిపేట్,మార్చి10 (ప్రజాజ్యోతి):** జిల్లావ్యాప్తంగా విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను అభివృద్ధి గురించి విద్యాశాఖ నిర్వహిస్తున్న పరీక్షను నాగిరెడ్డిపేట్ మండలంలోని వదలపర్తి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల వార్షిక ఫలితాలు నివేదిక, విద్యార్థులకు పరీక్షలను భాహ్య పరిశీలకులు భాను ప్రసాద్ నిర్వహించారు.ఈ పరీక్షల్లో భాగంగా విద్యార్థులకు భాష, గణితం,అంకగణితం,చదవడం,రాయడం లాంటి సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల నుంచి కొనసాగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,సిఆర్పి రాజయ్య , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు సన్మానం

**నాగిరెడ్డిపేట్,మార్చి10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, పోచారం గ్రామ అధ్యక్షులు వేముల కిరణ్ ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటో తీసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నడా?

**ప్రపంచ ఫోటోగ్రఫీ కెవిన్**

**ఈ ఫోటో తీసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడంట ?**

**ఈ ఫొటో ను జాగ్రత్తగా చూడండి.**

**ఆ పాప చేతిలో ఆహారం..!**


**వెనకాల రాబందు వుంది..!**





రామారెడ్డి(ప్రజా జ్యోతి) మార్చ్ 10 ప్రపంచ ఫోటోగ్రఫీ మేధావి అప్పట్లో కెవిన్ ఒక్కసారిగా ఆత్మహత్య చేసుకున్నాడు అంటే ప్రపంచమే నమ్మలేదు..?

కారణం ఏమిటి ఎందుకని ప్రశ్నగా మిగిలిపోయిన ఆ మేధావి తీసిన ఫోటో తనకే ప్రశ్నార్థకంగా మారింది..? అతను తీసిన ఫోటోని చూసిన అభిమాని అడిగిన ప్రశ్నకు తన ప్రాణం తీసుకున్నంత జవాబు చెప్పలేని పరిస్థితిలో ఉండిపోయాడట..? నిజమే అంటున్నారు అప్పటి మేధావులు..! ఫోటో నీ పరిశీలించి చూడగా.! ఆ పాప అనుకుంటుంది, రాబందు వచ్చి ఆహారాన్ని ఎత్తుకుపోతుందని దాచుకొంటోంది. కానీ, పాపకు తెలియని విషయం ఏంటంటే, రాబందు చూసేది ఆహారం కోసం కాదు..? ఆ పాప కోసమే..! ఆ యొక్క దుర్భర స్థితిలో ఆ యొక్క దేశ ఆర్థిక పరిస్థితి బాగా లేక ఆర్థిక మాంద్యం పడిపోయి ప్రజలకు సరిగా తిండి లేక చావడానికి సిద్ధంగా ఉన్న బక్క చిక్కిన ప్రాణాలను ప్రపంచానికి తెలియజేయాలని ప్రపంచ మేధావి ఫోటోగ్రాఫర్ కెవిన్ అనే వ్యక్తి ఆ దేశానికి వెళ్లి ఆ యొక్క ఫోటో చిత్రాన్ని చిత్రీకరించాడు.ఇక విషయానికి వస్తే తిండి సరిపోక ఆకలితో అలమటించి ఆ పాప చనిపోతే తిందామని..? డేగ చూస్తున్నట్లు ఉంది.



### ఈ ఫొటో కెవిన్ అనే ఫొటో గ్రాఫర్ సూడాన్ లో..!

1990 లో అక్కడి కరువు కాలంలో తిండి లేక ఎంతో మంది చనిపోయిన విషయాన్ని ప్రపంచానికి తెలియ జెయ్యాలని తన దేశమైన దక్షిణాఫ్రికా నుండి వెళ్ళి తీసిన ఫొటో ఈ ఫొటోకి గాను కెవిన్ కు చాలా గుర్తింపు వచ్చింది. సన్మానాలు చాలానే జరిగాయి ప్రపంచంలో కెవిన్ పేరు మారు మ్రోగిపోయింది. ఇంతవరకు సహజ సిద్ధమే..!

### ఆయనను అభినందిస్తూ..!

ఎన్నో ఉత్తరాలు వచ్చాయి సన్మానాలు చేసుకోడానికి కూడా సమయం చాలక బిజీగా తిరుగుతున్న కెవిన్ కు ఒక సారి ఫోన్ వచ్చింది ఫోన్ ఎత్తగానే అవతలి వ్యక్తి ఆ పాప ఏమయ్యింది సార్, బ్రతికుందా చనిపోయిందా అని అడిగాడు. అప్పుడు కెవిన్ ఇలా అన్నాడు ఏమోసార్ ఫొటో తీసి వచ్చిన తరువాత తిరిగి వెళ్ళి చూసేంత సమయం నాకు లేదు, ఆ పాప ఏమయ్యిందో అని అన్నారు.

### అప్పుడు కెవిన్ తో ఫోన్లో మాట్లాడిన వ్యక్తి ఇలా..!

అప్పుడు అవతలి వ్యక్తి ఇలా అన్నాడు ఆ రోజు అక్కడ వున్నవి రెండు రాబందులు, ఒకటి పాప చనిపోతే తినేద్దాం అని చూస్తుంటే ఇంకొకటి కెమేరా పట్టుకొని కూర్చుంది.! అని ఫోన్ పెట్టేసారు..! ఆ మాట ఆయన మీద ఎంత ప్రభావం చూపిందంటే,1993 లో ఆత్మహత్య చేసుకుని చనిపోయేంత...?

అప్పటికి ఆయన వయస్సు 33 సంవత్సరాలే.ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే, సమాజంలో ఇప్పుడు కెవిన్ లాంటి వారు చాలా మంది వున్నారు. ప్రతీది ఫొటో తీయడం, అక్కడ మన అవసరం వున్నా సహాయం చేయకుండా కెవిన్ లాగా పదిమంది మెప్పు గురించి బ్రతికేవారే ఎక్కువ ఆరోజు అక్కడ కెవిన్ మరిచింది ఏంటంటే మానవత్వం.! ఈరోజుల్లో మనం మరుస్తుంది కూడా మానవత్వమే కాబట్టి మీలో వున్న కెవిన్ ని చంపండి. అని మేధావి వర్గం భావిస్తోంది.




# పేద మహిళకు కుట్టు మిషన్ అందజేసిన శైలేష్ గుప్తా

**ఆర్థిక స్వావలంబనతోనే మహిళల అభివృద్ధి సాధ్యం.**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10. కామారెడ్డి జిల్లా చెందిన మహిళకు కుట్టు మిషన్ అవసరమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఆర్యవైశ్య నాయకులు వందనపు శైలేష్ గుప్తా ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మనుగుల కుమారి కి కుట్టుమిషన్ ను హైదరాబాద్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ఆర్థిక స్వాలంబనతోనే సాధ్యమవుతుందని,వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు.గతంలో కూడా మహిళల అభ్యున్నతి కోసం వారికి కుట్టుమిషన్లను అందజేసిన వందనపు శైలేష్ గుప్తా ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్య మహిళా నాయకురాలు ఉప్పల శారద మాట్లాడుతూ పేద మహిళ కోసం కుట్టు మిషన్ అందజేయడం శైలేష్ గుప్తా కు ఉన్న సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉప్పల శారద కు ప్రత్యేక కృతజ్ఞతలను శైలేష్ గుప్తా తెలియజేశారు.



# పట్టణ పోలీస్ స్టేషను సందర్శించిన నూతన ఎస్పీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 10. కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిగా భాధ్యతలు తీసుకున్న జిల్లా రాజేష్ చంద్ర, ఐపీఎస్, పట్టణ పోలీస్ స్టేషన్ ను సోమవారం సందర్శించచరు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, నేరాలు జరుగుతున్న తీరు, ఫిర్యాదుదారులతో ప్రవర్తించే విధానం, పోలీస్ స్టేషన్ ఆవరణను, కమాండ్ కంట్రోల్ రూం నీ, సమస్యాత్మక, ముఖ్యమైన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకోవడమే కాకుండా, పోలీసుల పనితీరును మెరుగుపరుచుటకొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేసినారు.. పట్టణంలోని ముఖమైన ప్రాంతాలను ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ తో కలిసి పరిశీలించారు..

# కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా మురళీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10. కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా సోమవారం కే మురళి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ జిల్లా పంచాయతీ అధికారిగా రెండు సంవత్సరాల పది నెలలకు పైగా పనిచేసిన దోమకొండ శ్రీనివాస్ నిజాంబాద్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో నల్లగొండ నుండి మురళి సోమవారం శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలను స్వీకరించారు.



# సావిత్రి బాయి పూలేకి ఘన నివాళులు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10. బీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ముందు ఉన్న సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించరు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి,మహిళా విద్యాభివృద్ధికి నిరంతరం ఎనలేని కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు.ఆరోజుల్లో ఆడవాళ్లకు చదువు అవసరం లేదు అనే నిరంకుశ ధోరణిలో ఉన్న సమాజానికి చదువు అవసరం అని చాటి చెప్తూ,ఎన్నో అవమానాలు ఎదుర్కొని వాటిని అధిగమించి తన భర్త జ్యోతిబాపూలే సాయంతో మహిళల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి చదువు ని పరిచయం చేసిన సామాజిక ఉద్యమకారిని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు, ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర కార్యదర్శి,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్,ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.